COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
**తేది : 2 డిసెంబర్, 2020.**

## దళితుల అసైన్డ్ భూములు ప్రభుత్వ స్వాధీనం కూడదు

## సిపిఐ(యం) పునరుద్ఘాటం

అసెంబ్లీలో ఇళ్ళ స్థలాల చర్చ సందర్భంగా కమ్యూనిస్టులను కమ్యూనలిస్టులంటూ అన్యాయంగా నిందమోపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. దళితుల అసైన్డ్ భూములను, పేద రైతుల స్వాధీనంలో ఉన్న భూములను ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో స్వాధీనం చేసుకోవడం సరైంది కాదని ఇప్పటికే మేము స్పష్టం చేశాం. విశాఖ జిల్లాలో వై.జంక్షన్ దళితుల భూములపై మా పార్టీ కార్యదర్శి అభ్యంతరం సరైందే. అలాగే ఎవరైనా ఆందోళన చేయడం సమర్ధనీయమే. ఇళ్ళస్థలాలకోసం భూములు సేకరించడాన్ని మేము సమర్థిస్తున్నాం. భూస్వాముల, ప్రభుత్వ స్వాధీనంలో ఉన్న భూములు ఇళ్ళ స్థలాలకు వీలుగా ఉన్నవి విశాఖలో మీరు పేర్కొన్నచోట చాలా ఉన్నాయి. అలాంటి ప్రత్యామ్నాయం చూడకుండా దళితుల భూములను స్వాధీనం చేసుకోరాదని మేము పునరుద్ఘాటిస్తున్నాం. ఇవే భూములను గతంలో తెలుగుదేశం ప్రభుత్వం పూలింగ్ ద్వారా స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేసినప్పుడు నిలువరించాం. ఈ అంశం మీ గమనంలో లేకపోవడం శోచనీయం. ఇప్పటికైనా దళితుల అసైన్డ్ భూములు, పేద రైతుల భూములు ఇళ్ళ స్థలాల పేరుజెప్పి స్వాధీనం చేసుకోవడం సరైంది కాదని ప్రభుత్వం గుర్తించి వ్యవహరించాలని పునరుద్ఘాటిస్తున్నాం. న్యాయం కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులపై నిరాధారమైన విమర్శలు, ఆరోపణలు చేయడం కోసం అసెంబ్లీ వేదికను దుర్వినియోగం చేయరాదని కోరుతున్నాం.

**(పి.మధు)**
రాష్ట్ర కార్యదర్శి